www.kandilinews.com

# కందిలి

న్యూస్.. దారిచూపే దీప శిఖ

శనివారం | 15.08.2026 సంపుటి: 01 | సంచిక: 335 | వెల: రూ. 4 /- TGTEL/25/A 1800




మీ ప్రాంతంలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదా? అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం కనిపించడం లేదా? ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారా?.. ఇలాంటి సమస్యలు ఏవైనా సరే.. 'కందిలి' దృష్టికి తీసుకురండి.

**70365 45130**

నంబరుకు వాట్సాప్ చేసి వివరాలు అందించండి. అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా కథనాలు అందించి, సమస్యల పరిష్కారానికి మా బాధ్యతగా కృషి చేస్తాం.

ఇట్లు.. టీం కందిలి






# సీఎం సభకు సర్వం సిద్ధం



- **సంగారెడ్డిలో ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి**

**కందిలి, సంగారెడ్డి:** సంగారెడ్డిలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. సభ ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. సీఎం బహిరంగ సభను లక్ష మందితో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సభ విజయవంతం కోసం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామిలతో ప్రతి రోజూ సమీక్షిస్తున్నామని చెప్పారు. సంగారెడ్డి ఐబీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ ప్రధానమంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్‌గాంధీల విగ్రహాలను ఆవిష్కరించనున్నారని తెలిపారు. సీఎం సభకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచే సుమారు 50 వేల మంది హాజరవుతారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చిందని విమర్శించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టి రాష్ట్రవ్యాప్తంగా కోటి ఐదు లక్షల మందికి అందించనుందని తెలిపారు. సభకు వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జర్మన్ షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని జగ్గారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, నాయకులు కిరణ్ గౌడ్, కూన సంతోష్, షఫీ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.





# పండగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- సీఎం రేవంత్ రెడ్డితో వాకిటి శ్రీహరి, నీలం మధు, బొర్రా జ్ఞానేశ్వర్, వివిధ పార్టీల నాయకులు, సంఘాల ప్రతినిధుల భేటీ ..
- సానుకూలంగా స్పందించి అక్టోబర్ 22న అధికారిక వేడుకలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి
- హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నీలం మధు ముదిరాజ్, నాయకులు..
- కార్యక్రమానికి హాజరైన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్.. ఆదిలాబాద్ పర్యటన నిమిత్తం త్వరగా వెళ్ళిపోయిన బండా ప్రకాష్

**కందిలి, సంగారెడ్డి:**

తెలంగాణ సమాజంలో నిజాం నిరంకుశత్వాని కి, భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి, ఆకలితో అలమటించే నిరుపేదల కడుపు నింపిన బహుజన వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ 'పండగ సాయన్న' జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ సామాజికవర్గ ప్రజాప్రతినిధులు, అగ్ర నేతలు, కుల సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, మాజీ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ తదితర నాయకులు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి ప్రత్యేకంగా వినతిపత్రం సమర్పించారు.

ఈ భేటీ సందర్భంగా తెలంగాణ ఉద్యమ చరిత్రలో, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ఆత్మ గౌరవ పోరాటంలో పండగ సాయన్న సేవలను సీఎం రేవంత్ రెడ్డికి నేతలు వివరించారు. భూస్వాముల దోపిడీ నుంచి ధాన్యం బస్తాలను స్వాధీనం చేసుకుని పేదలకు పంచిన తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండగ సాయన్న స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉందని వారు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముదిరాజ్ సామాజిక వర్గ నేతల విన్నపంపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందించారు. పేదల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడిన వీరుడిని గౌరవించుకోవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, చారిత్రక ఆధారాలతో ప్రతి ఏటా అక్టోబర్ 22వ తేదీన పండగ సాయన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని హామీ ఇస్తూ అతిత్వరలో G.O విడుదల చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు,

ముఖ్యమంత్రి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం పట్ల మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. పండగ సాయన్న జయంతిని అధికారికంగా ప్రకటించడం ద్వారా తెలంగాణలోని బహుజనుల, ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని ఆయన కొనియాడారు. ముదిరాజ్ బిడ్డల సుదీర్ఘకాల ఆకాంక్షను గుర్తించి, వినతిపత్రం సమర్పించిన వెంటనే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా నీలం మధు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ విజ్ఞప్తికి మద్దతుగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ సామాజికవర్గ ప్రజలు, బహుజన సంఘాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో చొప్పరి శంకర్, మహబూబ్ నగర్ డీసీసీ సంజీవ్, ఖైరతాబాద్ డీసీసీ మోత రోహిత్, గుండ్లపల్లి శ్రీనివాస్, అల్లుడు జగన్, పిట్ల నగేష్, మద్దెల సంతోష్, మహేష్ సుంకరబోయిన, సాయన్న సేవాసమితి కృష్ణ. బలరాం, రాజశేఖర్, బక్క జనార్దన్, భీమ్ లక్ష్మణ్, పండగ బాలు, ఆగం పాండు, నిజ్జల రమేష్, ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




